నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

సోమవారం 18 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 18, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 8






షాబాద్ మండలం నాగరగూడ నర్సరీలోని కూరగాయల నారు

## నర్సరీల్లో నారు..

## దిగుబడులు బాగు..

- తక్కువ ఖర్చుతో విత్తనం.. ఎక్కువ విస్తీర్ణంలో సాగు
- ఆరోగ్యకరమైన నారుతో అధిక దిగుబడులు
- నర్సరీల్లో పెంచిన నారువైపు ఆసక్తి చూపుతున్న రైతులు
- ఏడాదంతా అందుబాటులో పూలు, కూరగాయల నారు
- రంగారెడ్డిజిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏర్పాటైన నర్సరీ కేంద్రాలు

7

క్వింటాలుకు రూ.700 నుంచి రూ.వెయ్యి వరకు పెరుగుదల

ఆందోళనకు గురవుతున్న సామాన్యులు

బ్లాక్ మార్కెట్ వల్లే ఈ దుస్థితి !

మున్ముందు మరింతగా పెరిగే అవకాశం

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లావాసుల విజ్ఞప్తి

8

# బియ్యం.. పిరమాయె..



బియ్యం ధరలు పిరమైనయ్.. సామాన్యులు కొనలేని, తినలేని పరిస్థితి నెలకొంటున్నది. మార్కెట్‌లో డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని వ్యాపారులు బ్లాక్ చేస్తుండడంతో ఒక్కసారిగా బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. వారం రోజుల్లోనే క్వింటాల్ బియ్యంపై రూ.700 నుంచి రూ.1000 వరకు పెరుగడంతో సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక్కడ పండించిన వరి ధాన్యాన్ని మిల్లర్లు, దళారులు నేరుగా రైతుల వద్ద కొనుగోలు చేస్తూ బియ్యంగా మార్చి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఎన్నడూలేని విధంగా బియ్యం ధరలు ఉడుకుతుండడంతో నిరుపేదలు పస్తులుండే దుస్థితి వస్తున్నది. రంగారెడ్డి జిల్లాలో సన్నాల సాగు తగ్గడం..మిగ్‌జాం తుఫాన్ వల్ల పంటలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. దీనికి తోడు వ్యాపారులు, మిల్లర్లు ధాన్యాన్ని మిల్లింగ్ స్టాక్ చేసి పెట్టుకోవడంతో పాటు బ్రాండ్లుగా ముద్రించి ప్రైవేటు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. మున్ముందు ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో నిరుపేదలు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని సామాన్యులకు అందుబాటులో బియ్యం ధరలు ఉండేలా చూడాలని జిల్లావాసులు కోరుతున్నారు.

– రంగారెడ్డి, డిసెంబర్ 17
(నమస్తే తెలంగాణ)

### సామాన్యులకు మోయలేని భారం..



బియ్యం ధరలు పెరుగడంతో సామాన్యులకు మోయలేని భారమవుతున్నది. ఎన్నడూ లేని విధంగా సన్న బియ్యం ధరలు పెరిగాయి. వానకాలం సీజన్‌లో పండించిన క్వింటాలు వరి ధాన్యం ధర రూ.3 వేల నుంచి రూ.3,500 వరకు పలుకుతున్నది. ఇదే అదునుగా వ్యాపారులు మార్కెట్‌లో కొత్త రకం బియ్యం క్వింటాలు రూ.4,500 నుంచి రూ.5 వేలు, పాత రకం బియ్యం రూ.5,500 నుంచి రూ.6 వేల వరకు అమ్ముతున్నారు. ధరలను నియంత్రించకుంటే పేదలు పస్తులుండే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

–రామకృష్ణ, కడ్తాల్ మండలం

- లంబాడీల సంస్కృతిని ప్రతిబింబించేలా పండుగ
- రెండేండ్లకు ఒకసారి ఘనంగా తుల్జాభవానీ మాతకు పూజలు
- కోరిన కోర్కెలు తీరుతాయని లంబాడీల ప్రగాఢ విశ్వాసం
- 45 రోజులపాటు కొనసాగనున్న వేడుకలు
- వికారాబాద్ జిల్లాలోని గిరిజన తండాల్లో ప్రారంభమైన సంబురాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

## ఇంటింటా దసరావ్

దసరావ్ పండుగ సంబురాలు లంబాడీల ఇంటింటా జరుగనున్నాయి. రెండేండ్లకు ఒకసారి వచ్చే ఈ పండుగ.. వారి సంస్కృతీసంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. లంబాడీల ఆరాధ్య దైవమైన తుల్జాభవానీ మాతను భక్తిశ్రద్ధలతో కొలిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని వారి ప్రగాఢ విశ్వాసం. ఏటా కార్తిక పౌర్ణమి తరువాత వచ్చే మొదటి మంగళవారం నుంచి 45 రోజులపాటు పండుగ కొనసాగుతుంది. వానకాలం పంటలు చేతికొచ్చే వేళ గిరిజనులు చిన్నాపెద్దా తేడా లేకుండా ఆనందోత్సాహాలతో సంబురాలు చేసుకుంటారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలోని పలు తండాల్లో దసరావ్ పండుగ సంబురాలు ప్రారంభమయ్యాయి.

– బొంరాస్‌పేట, డిసెంబర్ 17



తుల్జాపూర్‌లోని భవానీమాత ఆలయంలో భక్తుల సందడి (ఫైల్)